# 13 గజాల్లో 4 అంతస్తుల భవనం

- రోడ్డును ఆక్రమించి నిర్మించిన కబ్జాదారుడు
- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే గోపీనాథ్ దృష్టికి తీసుకెళ్లిన శాలివాహన నగర్ కాలనీవాసులు
- అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం

వెంగళరావునగర్, అక్టోబర్ 5: కేవలం 13 గజాల స్థలంలో 4 అంతస్తుల భవనాన్ని నిర్మించాడు ఓ కబ్జాదారుడు. అదీ కాలనీ రోడ్డును ఆక్రమించి..మరీ అక్రమ భవన నిర్మాణం పూర్తి చేశాడు. శ్రీనగర్ కాలనీ శాలివాహననగర్‌లో గురువారం సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి వచ్చిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ దృష్టికి స్థానిక కాలనీ వాసులు ఈ భవనం విషయాన్ని తీసుకెళ్లారు. కొద్దిపాటి స్థలంలో రోడ్డును ఆక్రమించి నిర్మించిన భవనాన్ని ఎమ్మెల్యే చూసి అవాక్కయ్యారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న ఈ అక్రమ నిర్మాణం విషయమై కాలనీ వాసులు గతంలో పలుమార్లు అధికారులకు కూడా ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించగా ఓ మీడియా ప్రతినిధి అడ్డుపడటంతోనే చర్యలు తీసుకోలేకపోయామని బల్దియా అధికారులు బదులిచ్చారు. రోడ్డుకు అడ్డంగా ప్రజలకు ఇబ్బంది కలిగించే రీతిలో ఉన్న ఈ అక్రమ నిర్మాణాన్ని సహించబోమని..వెంటనే కూల్చివేయిస్తామని ఎమ్మెల్యే శాలివాహనగర్ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.



శ్రీనగర్ కాలనీ శాలివాహనగర్‌లో రోడ్డును ఆక్రమించి నిర్మించిన 4 అంతస్తుల భవనం






## మురిసిన ఆడబిడ్డ

- పండుగ వాతావరణంలో బతుకమ్మ చీరల పంపిణీ
- రెండు రోజుల్లో మూడు లక్షల చీరలు అందజేత

సిటీబ్యూరో, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ): ఆడబిడ్డలకు తీరొక్క రంగుల్లో బతుకమ్మ చీరలను ప్రభుత్వం పంపిణీ చేస్తున్నది. ఈ నెల 4 నుంచి 13 వరకు దాదాపు 10 లక్షల బతుకమ్మ చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. గడిచిన రెండు రోజులుగా హైదరాబాద్ జిల్లా పరిధిలో 16 వేల చీరలను పంపిణీ చేయగా, జీహెచ్ఎంసీ పరిధిలో 3 లక్షల చీరలను ఆడపడుచులకు అందజేశారు. బతుకమ్మ చీరలను మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక కార్పొరేటర్లు, పంపిణీ చేస్తున్నారు. చీరలు అందుకున్న మహిళలు మురిసిపోతూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## బోరబండ నుంచి సీబీఎస్ వరకు మహిళ లకు ప్రత్యేక బస్సులు



సిటీబ్యూరో, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ) : బోరబండ నుంచి సీబీఎస్ వరకు మహిళలకు ప్రత్యేక సిటీ బస్సులు ఏర్పాటు చేస్తూ ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయం తీసుకున్నది. ఈ నెల 7 నుంచి ఈ రెండు ప్రత్యేక బస్సు సర్వీసులు అందుబాటులో ఉంటాయని ఆర్టీసీ గ్రేటర్ ఈడీ వి.వెంకటేశ్వర్లు తెలిపారు. 9వై/ఎఫ్ రూట్ పేరుతో బోరబండ నుంచి సీబీఎస్ వరకు వయా మోతీనగర్, కార్మికనగర్, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట్, ఖైరతాబాద్, అబిడ్స్, కోఠి మీదుగా రోజూ రెండు సర్వీసులు నడుస్తాయని పేర్కొన్నారు. ఉదయం 9.20 బోరబండ నుంచి, సాయంత్రం 5.15 గంటలకు సీబీఎస్ నుంచి బయలు దేరుతుందన్నారు.

## ఇంటర్నేషనల్ టెన్నిస్ చాంపియన్స్‌గా వెంకటనారాయణ మూర్తి, చంద్రశేఖర్

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 5 : థాయిలాండ్‌లో ఇంటర్నేషనల్ టెన్నిస్ ఫెడరేషన్ మాస్టర్స్ (400) సిరీస్ చాంపియన్స్ పోటీల్లో 45 ప్లస్ కేటగిరిలో ఇంటర్నేషనల్ టెన్నిస్ చాంపియన్స్‌గా రాష్ట్రానికి కె.వెంకటనారాయణ మూర్తి (కేపీహెచ్‌బీ కాలనీ), చంద్రశేఖర్‌ల జోడి ఇంటర్నేషనల్ టెన్నిస్ చాంపియన్స్‌గా నిలిచారు. గురువారం జరిగిన ఫైనల్స్ పోటీల్లో చైనాకు చెందిన జైన్‌మింగ్‌లిన్, కెనడాకు చెందిన డహంగ్‌వాంగ్ జోడీని ఓడించి విజేతలుగా నిలిచి టైటిల్‌ను అందుకున్నారు.




టైటిల్‌ను అందుకుంటున్న కె.వెంకటనారాయణమూర్తి, చంద్రశేఖర్‌ల జోడి









**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ** GHMC

NIT No. 02, Tender Notice No. 02/SE (SNDP-I)/GHMC/2023-24, తేది: **-10-2023.**
**పని పేరు:** స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ప్యాకేజ్-VI పరిధిలో GHMC, LB నగర్ జోన్, సరూర్‌నగర్ సర్కిల్‌లో సరూర్‌నగర్ లేక్ (ప్రియదర్శిని పార్క్‌వద్ద సర్‌ప్లస్) నుండి చైతన్యపురి కల్వర్ట్ వయా ఠాకూర్ హరి ప్రసాద్ ఇన్‌స్టిట్యూట్, కోదండరామ్‌నగర్ వరకు ప్రస్తుతంగల డ్రెయిన్ రీమోడలింగ్ మరియు వరదనీటి డ్రెయిన్ నిర్మాణం (మిగిలిన పని) అంచనా మొత్తం: రూ. 1400.00 లక్షలు. GHMC, SNDPలో ప్యాకేజ్ XIII (a) పరిధిలో జల్‌పల్లి మునిసిపాలిటీ క్రింద నబిల్ కాలనీ (ప్రస్తుతంగల డ్రెయిన్) నుండి గుర్రం చెరువు వరకు వరదనీటి డ్రెయిన్ నిర్మాణం. అంచనా మొత్తం: రూ. 650.00 లక్షలు. పూర్తి అంచనా మొత్తం: రూ. 2050.00 లక్షలు. బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/చివరి తేది & సమయం: ప్రారంభ తేది: **06.10.2023న ఉ|| 11.00 గం.** బిడ్ల స్వీకరణకు చివరి తేది & సమయం: **20.10.2023న ఉ|| 11.15 గం.** అధికారి పేరు & చిరునామా, సెల్ నెం: O/o. సూపరింటెండింగ్ ఇంజినీర్ (SNDP-I), GHMC, సెల్ నెం. 9154768793. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్: **www.tender.telangana.gov.in**లో చూడవచ్చును లేదా కార్యాలయ పనివేళలలో సూపరింటెండింగ్ ఇంజినీర్ (SNDP-I), GHMC కార్యాలయాన్ని సంప్రదించవచ్చును.
సం/- **సూపరింటెండింగ్ ఇంజినీర్ (SNDP-I), GHMC.**
**DIPR RO.No. 7740-PP/CL/ADVT/1/2023-24, Dt: 05-10-2023**

## PUBLIC NOTICE

It is informed to the general public that my client **SRI PISATI PANINDHAR REDDY S/o. PISATI MAHENDER REDDY,** intends to purchase All that of house bearing in Municipal bearing No.8-2-293/82/A/917 (PTIN No.1100857167), on Plot.No.917, forming part of Survey No. 403/1(old)120 (new) of Shaikpet Village & 102/1 of Hakeempet Village, admeasuring 1227 Sq. Yds or 1025.80 Sq.mts, Consisting of Ground + Two Upper Floors, situated within the approved Layout of the Jubilee Hills Cooperative House Building Society Ltd at Road No.47, Jubilee Hills, Hyderabad.

| | |
|---|---|
| North by : Plot No.900-D & 900 E | South by : Open Space (MCH Park) |
| East by : 50'-0' Wide Road No.47 | West by : Open Space (MCH Park) |

**from Sri Pinjala Ravi Prakhya, S/o Sri P.Ramakrishna,** who is the owner and possessor of the said property having acquired the said property under Regd Sale deed bearing **No.7879/2019, from Miss Alugaddala Aishwarya.** My client paid considerable amount towards sale consideration and entered into an Agreement of Sale with the said owner.

It is represented that the Original title deeds in respect of Schedule of property, i.e 1)Original Sale deed bearing No. 931/2003 , 2)Copy of the GOMS No. 147 ,3) Original Sale deed bearing No.2338/1988, 4) Original AGPA bearing No.3136/2002,5) Original AGPA 3172/2002,6) Death certificate of Sri Syed Mohammed, 7) Legal heir certificate of Sri Syed Mohammed, lost at the hands of Sri A.S.Sunil Kumar, and Smt A.Vineetha, Who acquired the Schedule of property under Two Regd Sale deeds bearing No.931/2003 & 932/2003, of SRO Banjara Hills. In respect of the said loss of Original Documents, the Paper notice got published in the News Paper and lodged Complaint with SHO, Marredpally. The SHO issued certificate stating that the said Documents could not be traced despite their efforts.

It is hereby informed that any Person/s Public/Private Financial Institutions, Banks etc., has/have got any objection in respect of the above said Sale Transaction, such persons, may contact the under signed with relevant documents in support of her/his/their/its claim within a period of 10 days from the date of this notice, if no objections are received within the said period, it is deemed that there are no claims, objections, subsisting agreements, pending litigations in respect of the above said property and my client will go ahead with the said transaction and get Regd sale deed in his favour. Date.05.10.2023

**D. Gangadharam**, Advocate,
H.N.11-9-244,SBIColony, Kothapet, **Hyderabad.102 (M) 9948094825**